

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

### వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, మార్చి 29, ప్రభాతవార్త** తెలుగు ప్రజల నూతన వసంతం ఉగాది సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలకు, కోవూరు ప్రజానీకానికి, కూటమి నాయకులకు, కార్యకర్తలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ విశ్వావసు సంవత్సరం ప్రతి ఇంట ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు అన్నీ శుభాలే జరగాలని, ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, దేవుడి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌ల సారథ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజల జీవితాలు కళకళలాడాలని వారు ఆకాంక్షించారు.

## ఉగాది సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 29, ప్రభాతవార్త** తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ ఉగాది అని, ఈ విశ్వావసునామ సంవత్సరం జిల్లాలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. జిల్లాలో పుష్కలంగా వర్షాలు కురిసి పాడి పంటలతో అన్నదాతలు సంతోషంగా ఉండాలని, అన్ని రంగాల్లో జిల్లా ముందంజలో నిలిచి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరువ కావాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ ఉగాది పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యం



**నెల్లూరు, మార్చి29, ప్రభాతవార్త-వైద్యం** నగరాలు, పట్టణాల్లోని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని, అందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నాని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం నెల్లూరు నగరంలోని మైపాడు గేట్, నవాబ్ పేట, కుసుమ హరిజన వాడ పద్మావతి గ్రీన్ సిటీ, యలమవారి దిన్నె, బలిజపాలెం, తదితర ప్రాంతాల పార్కుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలోతాము పరిపాలించిన 2014-19 లో రాష్ట్రంలోని మున్సిపాలిటీలను అత్యున్నతంగా తీర్చిదిద్దిన ఘనత తమదేనని అన్నారు. నగరాలు, పట్టణాల్లో ఏసీ బస్ స్టాఫ్, ఎన్టీఎన్ రోడ్లను నిర్మించామని, అదేవిధానం ఇప్పుడు దేశమంతా పాటిస్తున్నారని తెలిపారు. ప్రజా అవసరాలను పక్కన పెట్టిన గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకాలతో ఏసీ బస్ స్టాఫ్‌లు మూత పడ్డాయని తిరిగి వాడిని వాడుకలోనికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని పునరుద్దరించి పట్టణాల్లో రూ.2లకే 20 లీటర్ల తాగునీరు అందిస్తామన్నారు. నెల్లూరు నగరంలోని పార్కులను పాఠశాలను పరిశీలించి మెరుగైన వసతులు కల్పిస్తున్నామని అన్నారు. 4వ డివిజన్‌లోని జాకీర్ హుస్సేన్ నగర్ పార్కుకు రెండు వైపులా మంచి అనువైన ఖాళీ స్థలాన్ని గుర్తించామని, వాటిలోషటిల్ వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ అధికారులకు తక్షణ ఆదేశాలు అందజేశారు. అలాగే పార్కులో అనువైన స్థలం ఉన్నందున చిన్న చిన్న పుట్టిన రోజు వేడుకల నిర్వహణ కోసం వినూత్నంగా పూర్తి అద్దాలతో గది నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

**ఇస్లాం మతంతో జకత్‌కు ప్రత్యేక స్థానం:** రంజాన్ పండుగ సందర్భంగా ఐదో డివిజన్ సత్యనారాయణపురంలో లెక్కల వెంకారెడ్డి ఆధ్వర్యంలో 500 మందికి రంజాన్ తోఫాను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఇస్లాం మంతలో జకత్‌కు ప్రత్యేక స్థానం ఉందని, తాము సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి ఖర్చు చేయాలని సంకల్పించడం మంచి నిర్ణయమని లెక్కల వెంకటరెడ్డి ఇతరులకు ఆదర్శంగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మే నెలాఖరులోగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది చదువుతున్న పిల్లలు ఉంటే అంత మందికి 15 వేల చొప్పున అందిస్తామని అలాగే ఎన్టీఆర్ రైతు భరోసా కింద రైతులకు 20 వేలు అందిస్తామన్నారు.

## మహిళల చేతిలో వజ్రాయుధం శక్తి యాప్

### - మహిళా స్టేషన్ డిఎస్పి కె చెంచు రామారావు



**నెల్లూరు క్రైం, మార్చ్ 29, ప్రభాతవార్త** సమాజంలోని మహిళలు, బాలికల భద్రతే ధ్యేయంగా నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని, మహిళలు బాలికల చేతిలో వజ్రాయుధం శక్తి యాప్ అని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె. చెంచు రామారావు పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళ , గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని సూచించారు. శనివారం నెల్లూరు సంతపేటలోని సెయింట్ జోసెఫ్ జనరల్ హాస్పిటల్ నందు నర్సింగ్ విద్యార్థినిలు, హాస్పిటల్ మహిళా సిబ్బందికి మహిళలకు ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్ , మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐలు టి.వి. సుబ్బారావు, సి.కృష్ణారెడ్డి, హాస్పిటల్ అడ్మిన్ లూర్దు మేరీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎఎస్ఐ వై.శ్రీహరి, డి సతీష్ సిబ్బంది కే. ప్రసాద్, టీవీఎస్ రాంబాబు శక్తి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తోనే జాతికి గుర్తింపు



**నెల్లూరు, మార్చి29, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీతోనే తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్ర, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ అబ్దుల్ అజీజ్ లు వక్కాణించారు. తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరంలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో షేక్ అబ్దుల్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి పొంగూరు నారాయణ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. మొదట వారు పార్టీ జెండాని ఎగురువేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకులు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982 మార్చి 29 వ తేదిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు.అప్పటి వరకూ తెలుగుజాతికి ఒక గుర్తింపు లేకుండా ఉన్న తరుణంలో తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందన్నారు.ప్రాంతీయ పార్టీ గా ఆవిర్భవించి రాష్ట్ర రాజకీయాలనే కాకుండా జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం.లోకసభలో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేయడం తో పాటు నాడు దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలను ఏకంచేసి కేంద్రంలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పాటు లో నందమూరి తారక రామారావు గారు,నారా చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని కొనియాడారు నాడు ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశానికి దిక్సూచి గా మారాయని అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.కొంతమందికే పరిమితమైన రాజకీయం,తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటికి చేరిందని, బడుగు బలహీనవర్గాల ప్రజలు కేవలం ఓటర్లు గా మిగిలిపోకుండా,వారిని తెలుగుదేశం పార్టీ పాలకుల స్థాయికి పెంచిందని తెలిపారు. బీసి,శీగి,తీది, మైనార్టీ లను ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదగడానికి తెలుగుదేశం పార్టీ తోడ్పడింది.వారి కోసం ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు గార్లు అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెపితే,చంద్రబాబు నాయుడు గారు తెలుగువారి మేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారని వారు తెలియజేశారు.ఎన్టీఆర్ ఏ ఆశయాలతో అయితే తెలుగుదేశం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నారని ఉద్ఘాటించారు.సుదీర్ఘమైన పాదయాత్ర చేసి,ప్రజల కష్టసుఖాలు తెలుసుకొన్న నారా లోకేష్ గారు,ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేస్తూ,టిడిపి కార్యకర్తలు సంక్షేమం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి,కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటున్నారని వెల్లడించారు.43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియచేస్తూ,ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, దొడ్డపనేని రాజా నాయుడు, పనబాక భూలక్ష్మి, పొత్తూరి శైలజ, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## జి జి హెచ్ లో అరుదైన క్యాన్సర్ ఆపరేషన్ ఐదు కిలోల కణితి గడ్డ తొలగింపు



**నెల్లూరు మార్చి 29, ప్రభాతవార్త వైద్యం** నగరంలోని దుర్గామిట్టిలో ఉన్న ప్రభుత్వ సర్వజన పెద్ద ఆసుపత్రిలో క్యాన్సర్ విభాగంలో ఓ మహిళకు అరుదైన శస్త్ర చికిత్స చేసి ఐదు కిలోల ఉన్న క్యాన్సర్ కణితి గడ్డని తొలగించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలను పరిశీలిస్తే నగరంలోని నవాపేట ప్రాంతానికి చెందిన 32 సంవత్సరాల ఎస్ కే నజీర్ కడుపునొప్పితో బాధపడుతుండేది. నిరుపేదలాలు కావడంతో కొంతకాలం పాటు స్థానికంగా ఉండే ఆసుపత్రిలో చూపించుకొని నొప్పికి మాత్రలు వాడుకుంటూ ఉండేది. నొప్పి పెరగడంతో నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులకు వైద్యం కోసం వెళ్ళింది. పరీక్షించిన డాక్టర్లు గర్భసంచిలో గడ్డ ఉన్నట్టు చెప్పి ఆపరేషన్ చేసేందుకు దాదాపు రూ.లక్ష కావచ్చని చెప్పడంతో పేదరాలైన అమహిళ ప్రభుత్వ పెద్దాస్పత్రికి వచ్చింది. వారం క్రితం అక్కడి డాక్టర్లు పరీక్షలు నిర్వహించారు. కేన్సర్ గడ్డ ఉన్నట్టు తేల్చారు. ఆపరేషన్ చేసి చికిత్స అందిస్తే కోలుకుంటావని చెప్పారు. దీంతో పేషంటు అస్పత్రిలో అడ్మిట్ అయ్యారు. దీంతో సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వరుణ్ సారథ్యంలో డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ యశ్వంత్లతో పాటు అనస్థీషియన్ డాక్టర్ ఖాదర్ బాషలు బృందంగా ఏర్పడి ఆమెకు సర్జరీ విజయవంతంగా చేశారు. కేన్సర్ గడ్డతో పాటు భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా గర్భసంచిని తొలగించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేసిన సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దాస్పత్రిలో కేన్సర్ విభాగంలో తొలిసారిగా మహిళకు ఆపరేషన్ ద్వారా పెద్ద కేన్సర్ గడ్డును తొలగించదు ఇదే ప్రథమం అన్నారు. అమహిళ కోలుకుంటుందన్నారు. ఇక్కడ(అన్నిరకాల కేన్సర్లకు రూపాయిఖర్చులేకుండా వైద్యసేవలు అందిస్తున్నామ న్నారు. కీమాలు ఆపరేషన్లు చుస్తున్నామన్నారు. రోగులు నద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లను పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్

## డి ఎం ఎ ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. సూర్యతేజ శనివారం ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ నందు కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్.పి.సంపత్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను బహుకరించారు. అనంతరం కార్పొరేషన్ పరిపాలన గురించి చర్చించారు.

## వచ్చే ఆవిర్భావ దినత్సోవంలోపు బుచ్చిలో ఎన్‌టిఆర్ విగ్రహాం ఏర్పాటు

### కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. చెన్నూరురోడ్డులో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పెంచిపెట్టారు.అనంతరం పద్మావతి కళ్యాణ మండపంలో సభను నిర్వహించారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు బొమ్మ సుబ్బారెడ్డి, మైనార్టీనాయకులు బషీర్‌బాయి పార్టీ ఆవిర్బావం నుండి టిడిపిలో ఉన్నందున వారికి పూల కిరీటంపెట్టి,శాలువాల కప్పి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు వింజ రామానాయుడు ఇచ్చిన అర్జీ తీసుకున్న ఆమె వచ్చే ఆవిర్బావ దినోత్సవంలోపు బుచ్చిలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. నాయకులు,కార్యకర్తలు ఆవాగ్దానానికి హర్షద్వానాలు తెలియజేశారు.ఈ సందర్బంగా ఎమ్మేల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు దివంగతనేత నందమూరి తారకరామరావు పార్టీ పెట్టి 43 వసంతాలు పూర్తి అయ్యాయయని, సంక్షేమ పథకాలకు నిర్వహించిన చెప్పిన మహానాయుడు ఎన్‌టిఆర్ అని ఆమె కొనియాడారు. కిలో రెండు రూపాయాలు బియ్యం, పక్కాగృహనిర్మాణాలు చేసిన ఘనత అమెకు దక్కిందని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దివంగత నేత నందమూరి తారకరామారావు అడుగు జాడలలో నడుస్తు తెలుగుదేశం పార్టీని నడిపిస్తున్నారని ఆమె కొనియాడారు.ఈ సందర్బంగా కల్యాణ మండపంలో వేసిన ఏవిని అందరు తిలకించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, విడవలూరునాయకులు వంశీ కృష్ణారెడ్డి , జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్ టిడిపినాయకులు ఎం.వి శేషయ్య,నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,వింజం రామానాయుడు, మోర్ల మురళీ, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,కోటంరెడ్డి లలితారెడ్డి,పుట్టా లక్ష్మీకాంతమ్మ,కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి,ఏటూరు శివ రామకష్ణారెడ్డి,టంటూరు మల్లికార్జునరెడ్డి,కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, మైనార్టీనాయకురాలు షర్వీనా,షబ్బీర్,తాళ్ళ నరసింహస్వామి,ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి రేబాల నాయకులు పెనుబల్లి శ్రీకాంత్‌రెడ్డి,లఘుంతోటి మస్తానయ్య, చెంబేటి ప్రసాద్,దశరద్,వల్లూరు శ్రీనివాసులు,దొడ్ల కోదండరామిరెడ్డి,దుగ్గిశెట్టి హరినాద్,వల్లూరు రాఘువరెడ్డి, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, నందకుమార్ పలువురు టిడిపినాయకులు పాల్గోన్నారు.


## రాష్ట్ర హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్ మార్చ్ 29 ప్రభాతవార్త** రాష్ట్ర హైకోర్టు జడ్జి, నెల్లూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె.శ్రీనివాస రెడ్డి ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసారు.
















## భూమిలేని నిరుపేదలకు యాజమాన్య హక్కు కల్పించాలి



**సైదాపురం, మార్చి29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం త్వరగా భూ పంపిణీ కార్యక్రమం చేపట్టి భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేసి యాజమాన్య హక్కు కల్పించాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య తెలిపారు. ఊటుకూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో శనివారం దళితులు, పేదలు భూ ఆక్రమణ చేసి ఎర్రజెండా నాటారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా నిరుపేదలకు ఒక ఎకరా కూడా పంచలేదని తెలిపారు. ఊటుకూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను భూస్వాములకు, మైనింగ్ మాఫియాకు అప్పగించేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. నిరుపేద దళితులకు భూ పంపిణీ చేపట్టకపోతే ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ, నకిలీ ఆహార పదార్థాల విక్రయదారులపై, కఠిన చర్యలు

**– ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయి**

**– జాయింట్ కలెక్టరు , కె కార్తిక్**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి29, ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యం ప్రాధాన్యతగా కల్తీ మరియు నకిలీ ఆహార పదార్థాల విక్రయదారులు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, కె కార్తిక్, ఐఏఎస్ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫుడ్ సేఫ్టీ మరియు స్టాండర్డ్స్ అథారిటీ వారి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 అనుసరించి నెల్లూరు జిల్లా నందు వివిధ రకాలైన నాణ్యత లేని ఆహార పదార్థాలను అమ్ముచున్న వ్యాపారులు, తయారీదారులు మరియు హోటల్స్ వారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వివిధ రకాలైన వ్యాపార స్తులపై నమోదు చేయబడిన వివిధ కేసులను విచారించుట జరిగినది. ఆ విచారణలో సంబంధిత వ్యాపారులకు మొత్తం ఒక లక్షా 45 వేల రూపాయలు జరిమానా విధించుట జరిగినది. నెల్లూరు నగరము నందు ఒక హోటల్ నందు తయారీ తేదీ మరియు ఎక్స్పైరీ తేదీ లేకుండా వినియోగదారులకు అందిస్తున్న ఐస్ క్రీం నకు గాను రూ. 10000 ఆత్మకూరు నందు ఒక రెస్టారెంట్ నందు వంట గది నందు ఏ విధమైన తయారీ తేదీ మరియు ఎక్స్పైరీ తేదీ లేని నూడిల్స్ ను తయారు చేసి ప్రజలకు అందిస్తున్నందుకు గాను రూ. 10000, వివిద రకములైన బ్రాండ్లతో గోలీసోడాలు తయారు చేస్తూ ఏ విధమైన తయారీ తేదీ మరియు ఎక్స్పైరీ తేదీ మరియు బ్యాచ్ నెంబర్లు లేకుండా ప్రజలకు విక్రయించుచున్నందుకు గానూ నాలుగూ గోలి సోడా యూనిట్ల యజమానులకు ఒక్కొక్కరికి రూ. 10000 మాగుంట లేఔట్, నెల్లూరు నందు గల కాంఫెక్షనరీ షాపు నందు సబ్ స్టాండర్డ్ కోకోనట్ మిల్క్ ప్రజలకు విక్రయించినందుకు షాపు యజమాని , సప్లై దారునకు గాను రూ. 25000, స్టోన్ హౌస్ పేట , నెల్లూరు నందు నాణ్యత లేని సబ్ స్టాండర్డ్ కారం పొడి ప్రజలకు విక్రయించుచున్నందుకు గాను షాపు యజమాని మరియు తయారీ దారునకు రూ. 10000 , వంట నూనెలు లూజుగా ప్రజలకు విక్రయించుచున్న 3 షాపు యజమానులకు ఒక్కొక్కరికి రూ. 15000, నెల్లూరు నగరము నందు తయారీ తేదీ మరియు ఎక్స్పైరీ తేదీ లేకుండా ప్రజలకు వాటర్ బాటిళ్లను విక్రయిస్తున్న వాటర్ ప్లాంట్ యజమానికి రూ. 10000 జరిమానా విధించేదమైనది. ఈ సందర్భంగా గౌరవ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు ప్రతి ఒక్క ఆహార పదార్థాలు అమ్మువారు, తయారీదారులు, సరఫరా చేయువారు హోటల్స్ నందు విక్రయించు వారు అందరూ తగు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారము నిర్వహించుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ వారి లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని లేనియెడల పది లక్షల రూపాయలు వరకు జరిమానా విధించబడునని తెలియజేశారు. అదేవిధంగా వివిద హోటల్లో నిషేదిత రంగులను కలిపి మాంసాహార మరియు శాకాహార పదార్థాలను తయారుచేసి ప్రజలకు విక్రయించిన కేసులలో మొత్తం 15 హోటళ్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భముగా తెలియచేసినారు. ఈ వేసవి కాలంలో గోలి సోడా తయారీ యూనిట్లు , వాటర్ ప్లాంట్స్ , పాల సేకరణ కేంద్రాలు మరియు హోటళ్ల పై విస్తృతముగా తనిఖీలు నిర్వహించవలసినదిగా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రణుతి ఫ్లోరా , నీరజ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ స్థాపనతోనే తెలుగు జాతికి గుర్తింపు వచ్చింది



**ఖకోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించి రాష్ట్ర రాజకీయాలనే కాకుండా జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయే అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరు మండలం పెద్ద పడుగుపాడు గ్రామంలో శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాడు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పలు పథకాలు నేడు దేశానికి కీర్తిగా మారాయన్నారు. అప్పట్లో కేవలం కొంతమందికే పరిమితమైన రాజకీయాలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటికి చేరి బలహీన వర్గాల ప్రజలను కూడా ఎన్నికల్లో పోటీ చేసే స్థాయికి వచ్చారన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటితే నేడు చంద్రబాబు నాయుడు తెలుగువారి మేదస్సును ప్రపంచానికే పరిచయం చేశారన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, ఇందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డి. శ్రీనివాసులు నాయుడు, జెట్టి మదన్‌రెడ్డి, షఫీ, మహమ్మద్, రఫీ, మసూద్, పరంధామయ్య, విజయ్, మురళీకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## త్వరలోనే ప్రజలకు అందుబాటులో పెట్రోల్ బంక్ సేవలు



**(ఇనమడుగు)కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో పడుగుపాడు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ పనులను శనివారం కావలి డిప్యూటీ రిజిస్ట్రార్ తిరుపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే పడుగుపాడు సొసైటీ పలు విషయాల్లో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. త్వరలోనే ఈ పెట్రోల్ బంక్ సేవలు ప్రజల కు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయన పనులు చేస్తున్న కాం ట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఇంజనీరింగ్ సూత్రాలపై పట్టు సాధించాలి






**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రధానంగా ప్రాథమిక ఇంజనీరింగ్ సూత్రాలపై పట్టు సాధించాలని అనంతపురం జేఎన్‌టీయూ విశ్వ విద్యాలయ వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు పిలుపునిచ్చారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 17వ వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో ఏ బ్రాంచ్ తీసుకోవడమనేది ప్రధాన కాదని, ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని వివిధ ఇంజనీరింగ్ బ్రాంచ్ల మధ్య సమన్వయదిశగా ప్రయాణిస్తుందన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రికల్ వాహనాలు, డ్రైవర్ లేని వాహనాలు ఉపయోగంలోకి వస్తున్నాయని, విద్యార్థులు సెల్ఫ్ లెర్నింగ్‌ను అలవరుచుకోవాలన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం ముంబాయికి చెందిన వాద్వాని గ్రూపుతో పారిశ్రామిక ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రానున్న రోజుల్లో సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానాన్ని ఆక్రమించబోతేఉందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కృత్రిమ మేథా, సీప్లస్‌ప్లస్, పైతాన్‌పై మెళుకువలు అలవరుచుకున్నప్పుడే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ సబ్జెక్టులను స్వయంగా అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులను సైతం మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ టెక్నాలజీపై తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకుని ఉన్నత ప్రమాణాలను సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, డైరెక్టర్ డాక్టర్ జి. సూబ్బరావు, కావాలి విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ డి. విజయ్‌కుమార్‌రెడ్డి, చైర్మన్ డీబీ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు అధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్యరూపకాలు సభను అలరింపజేశాయి. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కార్గిల్ యుద్ధంలో పాల్గొని దేశానికి సేవలు అందించిన మాజీ సైనిక ఉద్యోగులను శాలువాలతో, జ్ఞాపికలతో ప్రత్యేకంగా అభినందించారు.

## జనసేన ఆధ్వర్యంల్లో టిడ్కో నివాసాల్లో స్వచ్ఛభారత్



**నెల్లూరు,మార్చి30 ప్రభాతవార్త–విద్య :** శనివారం నగరంలోని స్థానిక అల్లీపురంలోని టిడ్కో గృహసముదాయల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి,రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ సూచలన మేరకు ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అందులో పిచ్చి మొక్కలను, పేడ దిబ్బలను , రోడ్లను శుభ్రం చేశామన్నారు. పేద ప్రజలు నివశించే ఈ ప్రాంతాల్లో త్వరిత గతిన మౌళిక వసతులు, మంచినీటి సౌకర్యాలు కల్పిచేందుకు కృసిచేస్తున్నామన్నారు. రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ అధినేత, రాష్ట్రడిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పాలన సాగిస్తున్నారని, ఆయన ఆశయ సాదన కోసం తాము అహర్నిశలు పాటుపడుతున్నామన్నారు. తమ పార్టీ నాయకులు కార్యకర్తలు, వీరమహిళలుఅందరూ ఈ స్వచ్ఛ భారత్‌లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, వెంకట్ యాదవ్, దాసరి పోలయ్య, రాజేష్,ప్రసన్న, శాంతి కళ, వరలక్ష్మి, రంగయ్య, శానిటరీ సిబ్బంది రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం మహాజన సభ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో రక్తదానం చేస్తే బలహీనపడిపోతామనే అపోహ ఉందని, అది సరికాదన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో రక్తం అందక అనేకమంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రక్తదానం శిబిరంలో సొసైటీ ఉద్యోగులు, రైతులు స్వచ్ఛంద సంస్థలు మీడియా మిత్రులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఈ వేసవి సమయంలో రక్తం ఆవశ్యకత ఎంతైనా ఉందనితెలిపారు. కావలి డిప్యూటీ రిజిస్ట్రార్ తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ పడుగుపాడు సహకార సొసైటీ ముందుకు వచ్చి రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మోటివేటర్ భాస్కర్, టెక్నీషియన్లు డి. శ్రీనివాసరావు, రమేష్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా 40 యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ సీఈవో శ్రీనివాసరావును , కావలి డిప్యూటీ రిజిస్ట్రార్ తిరుపాల్‌రెడ్డిలను.. సీఈవో గోవర్ధన్‌రెడ్డి శాలువా, బొకేతో సత్కరించారు ఈ కార్యక్రమంలోసొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం సొసైటీ ఉద్యోగులు, రైతులు ఉన్నారు.

**అభివృద్ధి పథంలో పడుగుపాడు సొసైటీ**

కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ రైతులు, ఖాతాదారులు , సహకార శాఖ అధికారుల సలహాలు, సూచనలతో అభివృద్ధి పథంలో పయనిస్తుందని సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం తెలిపారు. కోవూరులోని సహకార సొసైటీ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ 1921 సంవత్సరంలో రిజిస్టర్ అయిందన్నారు. ప్రస్తుతం ఈ సొసైటీ 2197 సభ్యులు, తో బలోపేతంగా ఉందన్నారు. 2024న25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 718మంది రైతులకు 22 కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. గృహ రుణాల కింద ఇప్పటివరకు 22 మంది 163.70లక్షల మేర రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. . సహకార శాఖలో ఏర్పాటు చేసిన బ్యాంకులో 1248 మంది ఖాతాదారులకు 2652.16లక్షలమేర బంగారుపై రుణాలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తమ బ్యాంకులో లాకర్ సదుపాయం కూడా ఏర్పాటు చేసిన ఉందని, దీనిని ఖాతాదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వాణిజ్య బ్యాంకుల కంటే తమ బ్యాంకులో తక్కువ వడ్డీపై రుణ సదుపాయం అందిస్తున్నామన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. త్వరలో ఇనమడుగు గ్రామంలోని సొసైటీ స్థలంలో పెట్రోల్ బంక్ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. త్వరలోనే ఈ బంక్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :**



ఈ వేసవి కాలంలో మండలంలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి దృష్ట్యా మండలంలోని ప్రధాన కూడలిలో సంబంధిత గ్రామ పంచాయతీల ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ సమావేశాలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని కోవూరు మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ప్రస్తుతం మండలంలో చేపడుతున్న పనులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పాటు నాణ్యతగా పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి మొత్తం 9346 పింఛన్లు ఉన్నాయని, దీనికి సంబంధించి 4 కోట్ల 50 లోల రూపాయలు పింఛన్ల రూపంలో లబ్దిదారులకు అందజేస్తున్నామన్నారు. ఏప్రిల్ 1వ తేది 7 గంటలకల్లా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం ప్రతి ఇళ్ల జియో ట్యాగింగ్ చేసిన నేపథ్యంలో అందరినీ తీసుకుని వచ్చి ఒక దగ్గర పించన్ పంపిణీ చేసే ప్రక్రియ చేపట్టవద్దన్నారు. అదేవిధంగా ప్రస్తుతం పింఛన్ తీసుకుంటున్న వారు మొబైల్ నెంబర్ సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, వివిధ శాఖల అధికారులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, సాయిశ్రీ, మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉన్నారు.

## పశు సంవర్థక శాఖ పథకాలపై రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్థక శాఖ ద్వారా పాడి రైతులకు అందజేస్తున్న వివిధ పథకాలపై వారిలో మరింత అవగాహన పెంచేలా పశు వైద్యులు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న ప్రాంతీయ పశు వైద్యశాల సమావేశ మందిరంలో శనివారం కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పశు వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సబ్ డివజన్ పరిధిలోని రెండు మండలాల్లో ఆవుదూడలకు బ్రూసెల్లా ఇంజక్షన్‌లు, గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామని , అదేవిధంగా బొబ్బర్ల రోగం వ్యాధి నివారణకు టీకాలు వేయడం జరుగుతుందని , దీనిపై పాడి రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం కోవూరు పశు సంవర్థక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాల్లో అఖి ల భారత పశుగణన 95 శతం పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 5 శాతం కూడా సకాలంలో చేపట్టేలా సర్వే బృందం తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ వాణి శంకర్, డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి సాల్మన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సజ్జాద్ అహ్మద్, పశు సహాయకులు ఉన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి



**అల్లూరు,మార్చి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లూరు లో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్ లో గతంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం కార్యకర్త ఆవేదన వ్యక్తం చేశారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని గతంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్ లో స్థాపించి ఉంటే విగ్రహాన్ని లారీ ఢీకొనడంలో విగ్రహాన్ని తొలగించారని పార్టీ అధికారంలోకి వచ్చిన ఎన్టీ రామారావు విగ్రహాన్ని మరల స్థాపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుగుదేశం కార్యకర్త కందల శివరామి రెడ్డి పార్టీ ఆవిర్భావ దినోత్సవ నాడు ఆవేదన వ్యక్తం చేశాడు

## ఘనంగా 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** కోవూరులోని బజార్ సెంటర్‌లో శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు చేసిన మూడు నెలల్లోనే అధికార పీఠం కైవసం చేసుకున్న ఏకైక పార్టీ టీడీపీయే అన్నారు. బడుగు, బలహీన వర్గాల వారిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత దివంగత నేత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటైన తర్వాతనే ప్రజల్లో ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఉండాలన్న నినాదంతోనే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, ఇప్పటివరకు ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రస్తుతం పార్టీ నిలబడి ఉంది అంటే అందుకు నాయకులు, కార్యకర్తల సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. అనంతరం జెండా ఆవిష్కరించి స్వీట్లు , మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మధుసూదన్‌రావు, అశోక్‌కుమార్, మహేష్, సాయిరెడ్డి, సాధిక్, బెల్లంకొండ విజయ్, ఎన్. వెంకట్, జమీర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, లోకేష్, సాయి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## కోవూరు వైసీపీలో ముసలం..?

**– మాజీ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పార్టీకి గుడ్‌బై..?**





**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** కోవూరు వైసీపీలో విభేదాలు ఏర్పడ్డాయి. గత 40 సంవత్సరాలుగా కలిసి మెలసి ఉంటున్న మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబుల మధ్య పొరపచ్చాలు ఏర్పడ్డాయి. కేవలం మూడవ వ్యక్తి మాట విని తనను అవమానించారని దొడ్డంరెడ్డి అలకపూని ఉన్నారు. గత మూడు రోజులుగా జిల్లాలో జరుగుతున్న పలు కార్యక్రమాలకు నిరంజన్‌బాబురెడ్డి హాజరు కాకపోవడం కొసమెరుపు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కోవూరు నియోజకవర్గంలోని ప్రధాన నేతలంతా కలిసి సంఘీభావం తెలిపే సమయంలో కూడా నిరంజన్‌బాబురెడ్డి హాజరు కాలేదు. దీనికి తోడు కోవూరులో ఏర్పాటు చేసిన వైసీపీ సమన్వయకమిటిలో కూడా దొడ్డంరెడ్డి పేరు కూడా లేదు. దీనికి తోడు శుక్రవారం సాయంత్రం మాజీ సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి ఆంట్లో ఏర్పాటు చేసిన ఓ కార్యమ్రకంలో కూడా దొడ్డంరెడ్డి పాల్గొనలేదు. ఈ కారణాల దృష్ట్యా ఇరువురు మధ్య కోల్డ్‌వార్ జరుగుతుందనే వ్యాఖ్యానాలు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. దొడ్డంరెడ్డి తనకు రావాల్సిన బిల్లుల కోసం టీడీపీతో టచ్‌లో ఉన్నాడని, పార్టీలోని ఒక సీనియర్ నాయకుడు ప్రసన్నకుమార్‌రెడ్డికి చెప్పడం ఆ విషయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి సీరియస్ కావడం , విభేదాలకు కారణమైంది. ఇటీవల కోవూరు ఎమ్మెల్యేను దొడ్డంరెడ్డి కలిశాడనే పుకార్లు కూడా కోవూరు నియోజకవర్గంలో షికార్లు చేస్తున్నాయి. వాస్తవంగా దొడ్డంరెడ్డికి ప్రసన్నకుమార్‌రెడ్డి అంటే వల్లమాలిన అభిమానం. గత 40 ఏళ్లుగా నల్లపరెడ్లనే అంటి పట్టుకుని తిరుగుతున్నాడు. గత ఎన్నికల్లో కూడా ప్రసన్న గెలుపు కోసం నిర్విరామంగా కృషి చేశాడని వైసీపీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అయితే దొడ్డంరెడ్డి మాత్రం ఈ విషయంలో ఎటువంటి వ్యాఖ్యానాలు చేయకపోవడం గమనార్హం. ఒకవేళ తాను పార్టీ మారేవాడినైతే ఎన్నికల ముందే మారేవాడిననే వ్యాఖ్యలు కూడా షికార్లు చేస్తున్నాయి. మొత్తం మీద కోవూరు వైసీపీలో ముసలం ఏర్పడిందని, ఇది ఏ దిశకు పయనిస్తుందోనని వైసీపీ సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం కొంతమంది చెప్పుడు మాటలు వినే ప్రసన్నకుమార్‌రెడ్డి పార్టీ కోసం పనిచేసే వారిని దూరం చేసుకుంటున్నారనే వ్యాఖ్యలు కూడా నియోజకవర్గ వైసీపీలో వినవస్తున్నాయి. మొత్తం మీద కోవూరు వైసీపీలో ఏర్పడిన ఈ విభేదాలు ఏ మేరకు చేరుకుంటాయోనని కోవూరు వైసీపీలో చర్చలు బయలుదేరాయి.

## మహిళల రక్షణకవచం “శక్తి“ యాప్

**– ఎస్బి సిఐ శ్రీనివాసరెడ్డి**




**నెల్లూరు క్రైమ్, మార్చి 29, ప్రభాతవార్త:** మహిళలు బాలికల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి ఎంతో రక్షణగా నిలుస్తుందని స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు సూచనల మేరకు స్థానిక ధనలక్ష్మిపురంలోని బొల్లినేని నర్సింగ్ కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని సీఐ శ్రీనివాసరెడ్డి సూచించారు. మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం,దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రసాద్ రెడ్డి, శక్తి టీమ్ ఏఎస్ఐ సుబ్బరాజు, హెచ్ సి శామ్యూల్, పీసీలు వై.శ్రీనివాసులు, రంగయ్య, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త:** స్థానిక తాలూకా కార్యాలయ ప్రాంగణంలో శనివారం కోవూరు పంచాయతీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ టి. పార్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనలతో ఈ సామాజిక కార్యమ్రానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాలు నాలుగు నెలల పాటు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు కోవూరు ప్రధాన కూడళ్లలో ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాలూకా కార్యాలయ ప్రాంగనానికి ప్రతిరోజు ప్రజలు వస్తుంటారని, ఈ చలివేంద్రం ఏర్పాటు వారికి ఈ వేసవిలో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యమ్రకంలో గ్రామ సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నాయకులు బెల్లంకొండ విజయ్‌కుమార్, సాధిక్, వెంకటేశ్వర్లు, మహేష్, ధారా విజయ్‌బాబు, సాయిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**వింజమూరు, మార్చి29, ప్రభాతవార్త :** తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వింజమూరులోని తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయం నందు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలుగుదేశం జెండాను ఎగురవేశారు. అనంతరం 43వ టీడీపీ జన్మదిన కేక్‌నుకట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు దివ్య ఆశీస్సులతో స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు దేదీప్యమానంగా పార్టీ వెలుగొందుతుందన్నారు. అందుకు ముఖ్య కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, క్రమశిక్షణ త్యాగగుణం, పీకపై కత్తి పెట్టిన జై తెలుగుదేశం అనే నినాదంతో గొంతుక వినిపించే ఏకైక కార్యకర్తల పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగు ప్రజల గుండె చప్పుడు ప్రపంచ దేశాలకు వ్యాపింపచేసి ఆడపడుచులకు అండగా నిలిచి, రైతన్నల కన్నీరు తుడిచి, సంక్షేమం అభివృద్ధికి రూపం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో టీడీపీని మూడు పర్యాయాలు అధికారంలోకి తేవడమే కాకుండా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. అటువంటి పార్టీలో మనమందరం పని చేయడం ఆనందంగా ఉందన్నారు. క్రమశిక్షణతో పార్టీని బలపేతం చేసుకుంటూ, ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, జనసేన మండల అధ్యక్షులుబండారు సత్యనారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు దేగ మధు యాదవ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, గూడా నరసారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, డి.రామ్‌మోహన్, గురజాల వాసు నాయుడు, డిష్ సుబ్బారెడ్డి, ఎరుకుల నాయుడు, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాసులు యాదవ్, జయన్న, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శైలజకు ఔట్‌స్టాండింగ్ ఎడ్యుకేటర్ సైంటిస్ట్ పురస్కారాలు



**కావలిరూరల్, మార్చి29 ప్రభాతవార్త :** కావలి విక్రమసింహపురి యూనివర్సిటి కళాశాలలో జంతుశాస్త్ర సహ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ వి.శైలజకు ఔట్‌స్టాండింగ్ ఎడ్యుకేటర్, సైంటిస్ట్ పురస్కారాలను తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ ప్రీమియర్‌షిప్ డెవలప్‌మెంట్‌వారు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీరారెడ్డి ఈ పురస్కారాన్ని డాక్టర్ శైలజకు అందచేసి మాట్లాడారు. డాక్టర్ శైలజ జంతుశాస్త్రంనందు 15 పుస్తకాలు రచించారని తెలియచేశారు. 70 పరిశోధ నాపత్రాలు, జాతీయ, అంతర్జాతీయ జనరల్స్ నందుకూడా ప్రచురించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ శైలజకు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించడం జరిగింది.

## పెనుబల్లి హై స్కూల్‌లో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్



**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త :** అంతర్జాతీయ సహకార దినోత్సవం మరియు స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మండల పెనుబల్లి గ్రామంలోని స్దానికి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వవ్వేరు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వారి ఆద్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం- సహకార సంఘాల పాత్ర అనే అంశంపై విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్దులకు కావలి డివిజనల్ కో ఆపరేటివ్ అదికారి కె.తిరుపాల్‌రెడ్డి విద్యార్దులకు బహుమతులు ప్రదానం చేశారు. మిగిలిన విద్యార్దులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్లాస్టిక్ రహిత సమాజం గురించి విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ వెంకటరత్నం, సహకార విద్యాశాఖ అధికారి జి.శ్రీనివాసులు,సొసైటీ సి.ఇ.ఓ మన్నారపు శ్రీనివాసులు, స్కూల్ హెచ్‌ఎం ఎన్.వి అనంత కృష్ణ, ఇతర అద్యాపక బృందం పాల్గోన్నారు.

## పేదరికం నిర్మూలన కోసమే టిడిపి ఆవిర్బావం



**కలువాయి మార్చి 29ప్రభాతవార్త :** పేదరికం నిర్మూలనే ప్రధాన అంశంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ ఆవిర్బవించందని ఆపార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు అన్నారు .తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలను శనివారం మండల కేంద్రమైన కలువాయిలో అదే విధంగా మండలంలోని గ్రామాలలో పార్టీ శ్రేణులు,కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా స్దానిక బస్టాండ్ కూడలి నందు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అదే విధంగా పెద్ద కేకును కట్ చేసి అందరికి స్వీట్లు పంచిపెట్టారు.పెద్దఎత్తున బాణా సంచి కాల్చి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లునాయుడుతోపాటు నాయకులు వేణుగోపాల్‌రెడ్డి,చల్లా రఘురామిరెడ్డిలు మాట్లాడుతు రాష్ట్రంలో నూతన ఒరవడి సృష్టిస్తా నాలుగు దశాబ్దాల కిందట నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీకి పురుడు పోశారని వారు తెలిపారు. అదే విధంగా ఎన్‌టిఆర్ ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనన్నలు పొందారని అన్నారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆద్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్దికి దోహద పడే విధంగా కూటమి ప్రభుత్వంలో పార్టీ సేవకులుగా ముందుకు వెళ్ళనున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి,జగదల్‌నాయుడు, చల్లాశివారెడ్డి,చల్లా విజయబాస్కర్‌రెడ్డి,నాగిరెడ్డి రాజారెడ్డి, నూటేటి నరసింహులు, సిహెచ్ ప్రసాద్, తిప్పిరెడ్డి సుధాకర్‌రెడ్డి,మల్లికార్జున,పెంచలయ్య,కె.శ్రీనివాస్‌యాదవ్ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వెంగారెడ్డిపాళెం టిడిపి ఆవిర్బావ దినోత్సవం



**సంగం మార్చి 29 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో టిడిపి నాయకులు,గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో టిడిపి ఆవిర్బావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ప్రసాద్‌రెడ్డి మొదట జెండా ఎగుర వేశారు.కేకున్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ సందర్బంగా టిడిపినాయ కులకు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలి



**కావలిరూరల్, మార్చి29 ప్రభాతవార్త :** విద్యార్ధులు తమ సమీపంలో అనేక కంపెనీలు అభివృద్ధి చెందుతున్నాయని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ రాజశేఖర్‌లు తెలియచేశారు. కావలి రూరల్ మండలం రుద్రకోట, కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలనందు శనివారం ఉద్యోగసాధకుల దినోత్సవాన్ని, వార్షికోత్సవం, పూర్వవిద్యార్థుల దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్‌ప్రియ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ రాజశేఖర్, ఇండోసోల్ అసిస్టెంట్ మేనేజర్ ఫైజుల్లాహ్ పాల్గొని మాట్లాడారు. తయారీరంగ ప్రాముఖ్యత, సెమికండక్టర్ పరిజ్ఞానంపై విలువైన సమాచారాన్ని తెలియచేశారు. శ్రీ శ్రీనివాస్ స్పన్‌పైప్ ప్రైవేట్‌లిమిటెడ్ ప్రొప్రైటర్ ఎ.రామ్మోహన్‌రావు మాట్లాడారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిగా విద్యార్థులను కష్టపడి చదివి స్వంత పరిశ్రమలను స్థాపించేందుకు కృషిచేయాలని తెలియచేశారు. అనంతరం వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఆఫర్‌లెటర్లను పంపిణి చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాళెం కో-ఆపరేటివ్ బ్యాంకు నేతృత్వంలో డిఎల్‌ఎన్‌ఆర్ హైస్కూల్ విద్యార్దులకు బహుమతి ప్రధానం



**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త :** అంతర్జాతీయ సహకార దినోత్సవం మరియు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం గ్రామంలోని స్దానిక డిఎల్‌ఎన్‌ఆర్ హైస్కూల్‌లో బుచ్చిరెడ్డిపాళెం కో ఆపరేటివ్ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ వారి ఆద్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజం సహకార సంఘాల పాత్ర అనే అంశం పై విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలిచిన విద్యార్దులకు కావలి డివిజన్ కో ఆపరేటివ్ అధికారి కె.తిరుపాల్‌రెడ్డి విద్యార్దులకు బహుమతి ప్రధానం చేశారు. మిగిలిన విద్యార్దులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం గురించి విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం ఎంఇఒ వెంకటరత్నం, సహకార విద్యాశాఖ అధికారి జి.శ్రీనివాసులు, సొసైటి పర్సన్ ఇన్‌చార్జి గున్నం నిర్మల,సొసైటీ సిఈఒ కలికి సురేష్‌రెడ్డి, స్కూల్ హెచ్‌ఎం. మస్తాన్. అధ్యాపక బృందం పాల్గోన్నారు.

## ముస్లిం మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



**కావలి, మార్చి29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముస్లిం మైనారిటిలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ముస్లిం మైనారిటిల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం ముసునూరులోని దగుమాటి నివాసంవద్ద భారీస్థాయిలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన గెలుపుకు అండగా నిలిచిన కావలి నియోజకవర్గ ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. రంజాన్ పర్వదినాన్ని ఈద్గాలవద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కావలి నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో ముస్లింలతోపాటు ఎమ్మెల్యే దగుమాటి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఇఫ్తార్ విందులో ఆయన స్వయంగా ముస్లిం సోదరులకు వడ్డించి పేరుపేరునా పలుకరించారు. ముస్లింల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇఫ్తార్ విందులో కావలి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పీ పి.శ్రీధర్, కావలి నియోజకవర్గంలోని సిఐలు, ఎస్ఐలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆశాజ్యోతి ఎన్టీఆర్ కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ



ముత్తుకూరు, మార్చి 29, ప్రభాతవార్త: ఆంధ్రుల ఆశాజ్యోతి నందమూరి ఎన్టీ రామారావు అని కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ అన్నారు. శనివారం కృష్ణపట్నం పంచాయితీలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ సామాన్య రైతు బిడ్డ స్థాయి నుంచి కోట్లాది మంది అభిమానులతో వెండి తెర పూజించే అగ్రగామి కథానాయకుడిగా పేరు పొందిన ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవం అయిన 9 నెలలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. 1982 మార్చి 29వ తేదిన హైదారాబాదులోని న్యూ ఎమ్మెల్యే కోటర్స్ లో సభ జరిపి తెలుగుదేశ పార్టీని ప్రకటించారన్నారు. మంగళప్రధమైన పసుపు రంగు అయిన కార్మిక శక్తికి సంకేతమైందని, ఎర్రని చక్రం రైతుకు చిహ్నమని, నాగలితో పేదల పరిస్థితులను ప్రతిభింబించే తెల్లదైన కుటీరంతో తెలుగుదేశం పతాకాన్ని స్వయంగా తన చేతులతో గీసి రూపొందించారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. అదే తరహాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. వాడవాడలా టిడిపి ఆవిర్భవ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొనిగి ఆనందయ్య, మామిడాల శ్రీనివాసులు, ఏకుల మురళీబాబు, పసుపులేటి గోవిందయ్య, తొండమనాటి వెంకటాద్రి, గోదలి మధు శర్మ, అక్కయ్యగారి మొలకయ్య, వావిళ్ల వెంకటరమణయ్య, ఇంజేపల్లి ఆదిశేషయ్య, కనుపూరు నాగరాజు, గుండాల నాగేశ్వర రావు, కర్ణం వెంకట్రాది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ప్రాయుడు ఎన్టీఆర్..



**ముత్తుకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గూడుకట్టుకున్న దివంగత నేత నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన టిడిపి పార్టీ ఆవిర్భవం దినోత్సవం సందర్భంగా మండలంలోని దొరువుల పాల్యెం పంచాయితీలో టిడిపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారం విక్రం రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ఎంతో పాటు పడి పార్టీ స్థాపించి ఆ పార్టీని ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఆ పార్టీ ఇప్పటి వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ బలోపేతంతో పాటు అభివృద్ధి సంక్షేమాన్ని పేద ప్రజలకు అందిస్తున్నారన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునుకూరు మురళీధర్ రెడ్డి, పేర్నేటి రామ్మోహన్ రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంలో టిడిపి ఆవిర్భవ వేడుకలు



**ముత్తుకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలో 47వ టిడిపి ఆవిర్భవ వేడుకలను ఘనంగా శనివారం స్థానిక ఆంజనేయుల స్వామి గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు కొత్త పల్లి రమేష్ శర్మ, యువ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తెలుగు వారి ఆత్మ గౌరవం తాకట్టు పెట్టకుండా 9 నెలలోనే పార్టీని ముందుకు తీసుకెళ్లి ఆత్మగౌరవాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తి ఒక నందమూరి తారక రామారావే అని కొనియాడారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మామకు తగ్గ అల్లుడుగా పార్టీని ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. అలాగే సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి కూడా సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నన్నం ధీనయ్య, విష్ణువర్ధన్ రామ, ఆలిముత్తు, భాస్కర్ రెడ్డి, నాటార్ నాగేంద్ర, పసుపులేటి ప్రసాద్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్బవ దినోత్సవ వేడుకలు




**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని 16 వవార్డులో పార్కు సెంటర్‌లో తెలుగు దేశం పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు ఇన్‌చార్చి వల్లెపు దశరదకుమార్ నేతృత్వంలో నిర్వహించారు. మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య జెండా ఎగుర వేశారు. నాయకులకు కార్యకర్తలకు శుబాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రూరల్ అద్యక్షులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు,కావలి వెంకటేశ్వర్లు, దొడ్ల కోదండరామిరెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్, తాళ్ళ నరసింహస్వామి, చెంబేటి ప్రసాద్, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, రవీంద్ర, గూడూరు లోకేష్, సుమన్ శ్రీకాంత్, రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## అన్నదాతకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు యాభైశాతం రాయితీపై యంత్రాల పంపిణి



**కావలి, మార్చి29 ప్రభాతవార్త :** రైతులను అన్ని విధాలా ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్న పార్టి తెలుగుదేశంపార్టీ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయ ఆవరణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు యాభైశాతం రాయితీపై వ్యవసాయ యంత్రాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఆవరణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి రూరల్ మండలానికి చెందిన 20 మంది రైతులకు 3,80,000 సబ్సిడితో ట్రాక్టర్ల వ్యవసాయ యంత్రాలను అందచేయడం జరిగిందన్నారు. అలాగే, పది మంది రైతులకు 1లక్షా 30వేల రూపాయలతో పైరుకు మందులు పిచికారిచేసే పెట్రోల్ పైపులను అందచేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఎలాంటి సబ్సిడి యంత్రాలు పంపిణి చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం రోజుల్లోనే రైతులకు అండగా నిలిచిందన్నారు. అన్నదాతలను ప్రోత్సహిస్తూ అనేక విధాలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాటుపడుతున్నారన్నారు. రైతులందరూ చంద్రబాబుకు రుణపడి ఉండాలన్నారు. కావలి రూరల్ మండలంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరైతుకు సంక్షేమపథకాలను అందచేస్తామన్నారు. ఇంకా ఎవరైనా రెండవ విడతలో సబ్సిడి యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇలాంటి మంచి పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టడం రైతులకు ఓ వరమన్నారు. కావలి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.నాగరాజు అద్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కావలి మండల వ్యవసాయ అధికారిణి లలిత, తహాశీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ శ్రీదేవి, టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి కావలి మండల ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకటరావు, టిడిపి నాయకులు యేగూరు చంద్రశేఖర్, చింతం బాబుల్‌రెడ్డి, వ్యవసాయ అధికారులు, రైతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాలలో తెలుగుదేశంపార్టీ చెరగని ముద్రవేసుకుంది ఆత్మగౌరవ నినాదంతో ఎన్‌టిఆర్ ముందుకు నడిచారు కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, మార్చి29 ప్రభాతవార్త :** ప్రజల హృదయాలలో తెలుగుదేశంపార్టీ చెరగని ముద్రవేసుకుందని, ఆత్మగౌరవ నినాదంతో ఎన్‌టి రామారావు ముందుకు నడిచారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ వేడులకలను ఆయన ఘనంగా నిర్వహించారు. ముసునూరులోని ఎమ్మెల్యే నివాసంవద్ద టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మట్రంకురోడ్డులోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ రెండు ప్రాంతాలలో పసుపు పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైకపార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింపచేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు దక్కిందన్నారు. అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంవైపు పరుగులు తీయిస్తానన్నారు. టిడిపి కుటుంబసభ్యులందరికి పార్టీ ఆవిర్భావదినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకి మద్దతుగా నిలుస్తున్న నాయకులకు, ప్రజలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## బుడమగుంట గిరిజనకాలనీలో రక్తదాన శిబిరం



**కావలి, మార్చి29 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని బుడమగుంట గిరిజనకాలనీలో రెడ్‌క్రాస్ జీవిత సభ్యులు పలక నందకుమార్‌రెడ్డి, పులిమి మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కాలనీలోని 45 గిరిజన కుటుంబాలకు చీర, దుప్పటి, లుంగి, కండువాతో కూడిన దుస్తుల కిట్‌లను అందచేశారు. ఈ శిబిరంలో 16 మంది రక్తదానం చేశారు. కావలి రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూధన్‌రావులు రక్తదాతలను సత్కరించారు. ఈ సందర్భంగా హరినారపరెడ్డి మాట్లాడారు. కావలి ఆర్డీఓ రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నివంశీకృష్ణ సూచనలమేరకు కావలి పరిసరప్రాంతాలలో ఉన్న గిరిజన (యానాది) ప్రజలకు అండగాఉంటూ కనీస అవసరాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జి.రామారావు, పి.సాయికుమార్, రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జెండా ఎగరవేసిన తెలుగు తమ్ముళ్లు



**విడవలూరు, మార్చి 29 ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు ఆశయం సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని మూల సిద్ధాంతంతో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ అని టిడిపి నాయకులు చుక్కల కృష్ణ చైతన్య, సత్య వోలు సత్యం రెడ్డి లు పేర్కొన్నారు. విడవలూరు సినిమా హాల్ ఆవరణంలో టిడిపి43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరం కోసం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటు కాబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.ఎన్టీఆర్ ఆశయంతో సాంకేతిక విప్లవ నూతన ఆర్థిక విధానాలతో సామాన్యుల కుటుంబాలు ఆర్థిక విప్లవం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్లో ప్రజల సంక్షేమం కోసం ఆంధ్రుల ఆత్మగౌరవ కోసం తెలుగుదేశం పార్టీ ఆశయ సాధన కోసం నడుం బిగించి గొంతెత్తి పోరాటం సాగించిన యువగళం స్ఫూర్తి నారా లోకేష్ నేడు చేస్తున్న కృషి అన్నారు. తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుంది. అంతకుముందు తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, వరదారెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, కందుకూరు రమణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది శుభాకాంక్షలు



**ఆత్మకూరు,మార్చి29,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విశ్వావసు నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండు అంటేనే షడ్రుచుల సమ్మేళనం అన్నారు. చిరు వేపపూత, మామిడికాయ పులుపుతో పులకింతతోపాటు ఆరు రుచులతో ఆనందంగా ఆరంభించే ఈ తెలుగు నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఉప్పులో ఉండే గుణం మనజీవితంలో ఉత్సాహానికి, వేపపూతలోని చేదు మన జీవితంలో బాధ కలిగించే అనుభవాల గురించి చింతలోని పులుపు మనం నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులను మామిడి ముక్కల్లోని వగరు వంటి రుచులు కొత్త సవాళ్ళ గురించి , కారం మనలి న్ సహనం కోల్పోయేట్లు చేసే పరిస్థితులను గుర్తు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందాల ఈతెలుగు నూతన సంవత్సరాదిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**సైదాపురం, మార్చి29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురం బస్టాండ్ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యం, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, రమణయ్య నాయుడు, నలమారు వెంకటేశ్వర్లు రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కేపీ రాజు, వరిగొండ సురేంద్ర, జడ్పీటీసీ పోలయ్య, విజిన్ రెడ్డి, రమేష్‌బాబు, రాఘవరెడ్డి, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు అభివృద్ధికి కలిసిరండి



**ఆత్మకూరు,మార్చి29,ప్రభాతవార్త:** ప్రతిపక్షం, అధికార పక్షం అని కాకుండా అంతా ఏకపక్షంగా ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ వార్డు సభ్యులందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారా యణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మకూరు మున్సిపాల్టీ బడ్జెట్ సమావేశానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డు సభ్యులుగా గెలుపొంది నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయని కనీసం ఉన్న ఏడాది కాలంలోనైనా ఎవరి వార్డుల అభివ ృద్ధికి వారు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయ వైషమ్యాలు, కక్షలకు ఇది సమయం కాదని, ఆత్మకూరు అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా నడిచేందుకు స్వాగతిస్తున్నానన్నారు. ఆత్మకూరులో ప్రతి మూడునెలలకు ఒకసారి అభివృద్ధి పనుల జాతర నిర్వహిస్తున్నామనానఉ. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. పట్టణంలోని రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని సభ్యులు తెలిపారని రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాల్టీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు 53కోట్లరూపాయలు నిధులున్నాయని , వీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలన్నారు. పాత ఆత్మకూరు మున్సిపాల్టీలో చాలా ఇళ్ళు రిజిస్ట్రేషన్ కాలేదని జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి ఈ సమస్యపరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని 200పడకలకు పెంచేందుకు త్వరలోనే రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ ఆత్మకూరుకు వస్తారన్నారు. ఆత్మకూరులో ఉన్న సంగం ఐటిఐని త్వరలోనే సంగంలోకి మారుస్తున్నా మన్నారు. ప్రతి మూడునెలలకు ఒకసారి ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాల జాతర నిర్వహించడం పనులను త్వరగా పూర్తిచేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 30.36కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం సుమారు 30.36కోట్ల అంచనాలతో తయారు చేసిన ఆత్మకూరు మున్సిపల్ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రారంభ నిల్వ 8.30కోట్లు, పన్నుల వసూలు 3.43కోట్లు, ఇతర ఆదాయం 7.33కోట్లు, వినోద పన్ను 50వేలు, సర్‌చార్జ్ స్టాంప్ డ్యూటీ 1.80కోట్లు, గవర్నమెంట్ గ్రాంట్స్ 12.30కోట్లు మొత్తం 33.17కోట్లు కాగా నిల్వ 2.80కోట్లుగా చూపారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మెన్ వెంకటరమణమ్మ, కమీషనర్ గంగాప్రసాద్, ఆర్‌డిఓ పావని, వైస్‌చైర్మెన్ సర్దార్, శ్రావణ్‌కుమార్, ఎక్స్ అఫిషియో సభ్యులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే ముఖ్యమంత్రి లక్ష్యం - మంత్రి ఆనం



**ఆత్మకూరు,మార్చి29,ప్రభాతవార్త:** ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్షయంగా ముఖ్యంమత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు జిల్లాలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని మహిమలూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, దేశరక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ గుండ్రా సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గుండ్రా సతీష్‌రెడ్డి మహిమలూరులో జన్మించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. జాతీయ స్థాయిలో ఉన్నతస్థానంలో ఉన్న సతీష్‌రెడ్డి జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో పెద్ద ఎత్తున అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని సమీప ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరిక్షల వాహనంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరిక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఎటువంటి అపోహలు లేకుండా క్యాన్సర్ ముందస్తు పరిక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే పెనుముప్పు నుంచి బయడటపడవచ్చన్నారు. త్వరలోనే జిల్లాలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఒక మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌పరిక్షల వాహనాన్ని ఏర్పాటు చేసి జిల్లా వాసులందరికి ఉచితంగా క్యాన్సర్ పరిక్షలు చేయించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నా రన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంత సమస్యలకు జిల్లా కలెక్టర్ ఆనంద్ పరిష్కారం చూపించారన్నారు. త్వరలోనే స్విమ్స్ వారితో మాట్లాడి ఆత్మకూరు టౌన్‌లో మొబైల్ క్యాన్సర్ పరిక్షల వాహనాన్ని అందుబాటులో ఉంచి ఆత్మకూరు ప్రాంత సమీప గ్రామాల ప్రనజలందరికీ ఉచితంగా క్యాన్సర్ పరిక్షలు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. నిష్ణాతులైన 30మంది అపోలో వైద్యులు , సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరిక్షలపై అందరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ముందస్తు పరిక్షల ద్వారా క్యాన్సర్‌ను ప్రాధమిక స్థాయిలోనే అరికట్టువచ్చన్నారు. ఈవిషయమై జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. తొలుత వైద్య శిబిరాన్ని , స్కానింగ్ కేంద్రం, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరిక్షల యూనిట్‌ను మంత్రి ఆనం , సతీష్‌రెడ్డి, కలెక్టర్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ సుజాత, ఆర్‌డిఒ పావని, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

